**● కథానిక**

# మనిషి



## ఉప్పునూతుల నర్సింహారెడ్డి

ఏమాట కామాట చెప్పకోవాలి. ఆ రోజుల్లో తోటి వాటి ప్రాణం విలువ డబ్బుల్లో కాకుండా మనిషిగానే చూశేవారు.

డబ్బుకోసం గడ్డి తినడం ఈనాటి అలవాటైతే కలో గంజో తాగినా నీతికి ప్రాణం ఇవ్వడం ఆనాటి అలవాటు. ఇందుకు ఉదాహరణగా మీకో సంఘటన చెపుతాను.

యాబయి సంవత్సరాలకు పూర్వపు సంఘటన ఇది

మా వూరి దొర చంద్రారెడ్డి. తాతలనాటి నుంచి వస్తున్న ఆస్తి పది గ్రామాలలో వేల ఎకరాలలో విస్తరించి వుంది. వంశ పారంపర్యంగా వస్తున్న అహం రక్తంలో ప్రవహిస్తున్న చంద్రారెడ్డిలో మానవత్వం సంపూర్ణంగా సమసిపోలేదు.

తన ఇంటినిండా ఎల్లవేళలా పనిచేసే నౌకర్లను, వ్యవసాయ పనిచేసే జీతగాళ్ళను ఆనాటి వాతావరణంతో పోలిస్తే దయగా చూసేవాడు.

అయినా పనివాళ్ళు దొర పేరు వింటే చాలు భయపడుతూ మసలుకునేవారు. పెత్తనం చేయడం ఆయన హక్కు, చాకిరి చేయడం ఈ జన్మకు భగవంతుడు తమకిచ్చిన ప్రాప్తం అని నమ్మే అమాయకులు.

అట్లాంటి వారి జీవితాలలో ఓ కొత్త వెలుగు క్రమక్రమంగా ఆవహించింది.

అదే తెలంగాణా విప్లవం

అన్నలు దళాలుగా ఏర్పడ్డారు.

గ్రామగ్రామాన విప్లవ గీతాలు మారుమోగుతున్నాయి.

భూస్వామ్య వ్యవస్థ మీద తిరుగుబాటు ఊపందుకుంది.

దొరలు గడీలొదిలి పెట్టి, నగా నట్రా వీలున్నకాడికి వెంట తీసుకుని కుటుంబంతో సహా 'పరగణాలు' పట్టి పారిపోతున్నారు.

మళ్ళీ తిరిగి వత్తామని కాని, ఆ వైభవమంతా మరల అనుభవిస్తామని కాని, వారిలో ఏ కోశాన నమ్మకం లేదు.

ప్రాణాలరచేత పట్టుకొని బ్రతికుంటే బలుసాకైనా తినవచ్చని, సర్వాధికారాలు చెలాయించిన స్థలాలు వదిలి వెళ్ళిపోయారు.

చంద్రారెడ్డికి జరుగుతున్న పరిణామాలు తెలుస్తున్నాయి.

అయినా తాను ఎవరికీ అపకారం చేయలేదన్న నమ్మకం తన ప్రాణానికి ముప్పలేదన్న విశ్వాసాన్ని పెంచాయి అతనిలో.

భార్య తొందర పెడుతూ క్షణక్షణం ఆందోళన చేయడం, బంధువులు గడీ వదిలి ఆంధ్రప్రాంతం వచ్చేయమని పంపుతున్న వార్తలు చంద్రారెడ్డిని ప్రభావితం చేశాయి.

చంద్రారెడ్డి దొరకు అంతులేని సంపద, ఈ హంగులన్నీ వదులుకొని పోవడానికి మనసొప్పడం లేదు.

అప్పటికే కొన్ని గడీలు కూల్చబడ్డాయి. కొన్ని తలలు నకరబడ్డాయి.

ఈలోగా జీతగాళ్ళంతా పనిమానుకున్నారు. పైనుంచి దళం ఆదేశం వచ్చింది అని తెలిసింది. ఒక్క రంగయ్య అనే పశువుల కాడి జీతగాడు "వాటి వుసురు తగులుతుంది" అంటూ ఎందరూ చెప్పినా పని మానుకోకుండా వస్తూనేవున్నాడు.

సమయం వచ్చింది, ఇక ఆలస్యం చేయకూడదు అని నిర్ణయించుకున్న చంద్రారెడ్డి ఆ రాత్రికి గడీని వదిలి భార్య సావిత్రమ్మను, కొడుకు మోహన్‌రెడ్డిని, కూతురు సుజాతను తీసుకుని శాశ్వతంగా ఆ గ్రామానికి, ఆ ప్రాంతానికి దూరంగా వెళ్ళిపోవాలని ఆ ఏర్పాటుల్లో మునిగిపోయాడు చంద్రారెడ్డి.

** ** **

ఆరోజు మధ్యాహ్నం గ్రామ రహస్య దళం సభ్యులు ఊరికి ఉత్తరాన వున్న తాటి తోపులో సమావేశమయ్యారు.

"దొర ఈ రాత్రికి బయలుదేరుతాడు. ఊరు దాటగానే అతనికి నూకలు చెల్లుతాయి. దొరబండి బయలుదేరగానే మనం వెంబడించాలి. ఊరు దాటగానే బండికి అడ్డం తిరిగి దొరను బండి నుంచి బయటకు లాగి రెండుగా నరికి వేయాలి.

భార్యను, కొడుకును వదిలేద్దాము. దొరబండి బయలుదేరే సమయాన్ని మనకు కాస్త ముందుగా

తెలియచేయాల్సిన బాధ్యత గదిలో వుండే రంగయ్యది.

రంగయ్య చెప్పే వార్త మోసుకు వచ్చి చెప్పేందుకు రంగయ్య కొడుకు కామ్రేడు రాములును నిర్ణయిస్తున్నాను.

కామ్రేడు రాములు! మీ నాయనకు నచ్చ చెప్పి అర్ధరాత్రి ఏ సమయంలో సవారి బండి సిద్దం చేస్తారో ముందుగా తెలుసుకో.

చూస్తూ చూస్తూ ఊరి మధ్యన దొరను చంపాలంటే ఏదో అడ్డొస్తుంది.

ఊరు దాటితే సంచె పీకుడు వుండదు.

చంద్రారెడ్డి అంత దుర్మార్గుడు కాదు. ప్రజలను కాని, పని వాళ్ళను కాని వేధించి పీడించ లేదు. విప్లవ పోరులో పై ఆదేశాలు తప్ప స్వంత నిర్ణయాలకు తావులేదు" అంటూ ముగించాడు గ్రామ దళ నాయకుడు మంగయ్య.

మంగయ్య బస్తీలు తిరిగినవాడు. కాస్త అక్షర జ్ఞానం వున్నవాడు.

గొల్ల బిక్షం, కురుమ సాయిలు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

"పాపం దొరని చంపంది తప్పదంటావా?" అన్నాడు బిక్షం.

"దొర నా బిడ్డ పెండ్లికి పుస్తెలు చెయించి ఇచ్చిండు మంగయ్యా!" అని కుర్మసాయిలు కాస్త బాధగా అన్నాడు.

"నా బిడ్డ పెండ్లికి పుస్తెలు దొర పంపినవే" అన్నాడు ఎరకల హనుమంతు. దొరను చంపాలనుకోవడం హనుమంతుకు నచ్చలేదు.

"అంతకు కాదనుకుంటే ఊరి నుంచి తరిమేస్తే సరిపోయేది గదా" అని హనుమంతు పదే పదే అనుకున్నాడు. తరిమేయాల్సిన అవసరం లేకుండా ఆయనే వెళ్ళిపోతున్నప్పుడు చంపడమెందుకు? అన్నది సమాధానం దొరకని ప్రశ్న హనుమంతు బుర్రకు.

అతనికి 'బూర్జువాలు, ఉన్నత వర్గాలు, అట్టడుగు వర్గాలు, శ్రామిక దోపిడీ' ఈ పదాల అర్థం తెలియకున్నా వింటుంటే ఎంతో హాయిగా అనిపించేది.

హనుమంతుకు అర్థమయ్యింది ఒక్కటే. అవసరాన్ని మించి బీళ్ళు పడిపోయిన వందలాది ఎకరాల భూమిని వున్నవాడి నుంచి తీసుకుని తనలాంటి లేని వారికి పంచుతారని.

ఈ విషయంలో దొర భూమి పంచాలి అని దళం అన్నప్పుడు బాగా చప్పట్లు కొట్టి జేజేలు పలికిన వాళ్ళతో హనుమంతు అన్నాడు

"దొరతోటి మనిసే గదా! దేవుని దయవల్ల దొరగా పుట్టాడు. తాను ఎరుకల వుట్టుక పుట్టాడు. అన్నలు భూములు పంచాలె. బంగ్లాలు పంచాలె, ధనం పంచాలి, ధాన్యాలు పంచాలె. వున్నది అందరం పంచుకోవాలి. మాతోపాటు దొర మాలో ఒకనిగా బతకాలె.

అదీ నాయం!

పాపం దొరకు భార్య వుంది. పిల్లలున్నారు. దొరను చంపితే వారి బతుకులేం గావాలి?"

హనుమంతు మనసులో మాట పైకి అనే ధైర్యం చాలలేదు.

తన బిడ్డ పెండ్లికి పుస్తె మట్టెలు, ధాన్యం ఇచ్చిన విషయం చెప్పక పోవడం ధర్మం కాదని మనసు రొద పెట్టగా తాను బైట పడి ఆ మాత్రం అనగలిగాడు.

నాగయ్య ముఖం కోపంతో ఎర్ర బడింది.

నాగయ్య కేంద్ర దళ ప్రతినిధిగా ఆ గ్రామంలో ప్రవేశించి రెండు రోజులయ్యింది.


దొరను చంపడానికి ప్లాను తయారు చేశాడు.

ఈలోగా దొర ఈ రోజు రాత్రీ ఊరు వదిలి భార్యా పిల్లలతో వెళ్ళిపోతాడని తెలిసి "ఊరు దాటగానే చంపేస్తామని గ్రామ సభ్యులు కోరగా అంగీకరించాడు.

ఇప్పుడు వారిలో ప్రవేశించిన మెతక వైఖరికి కఠినంగా వుండకపోతే అనుకున్నది సాధించలేమని తీవ్రంగా మందలించాలనుకున్నాడు.

"కామ్రేడ్స్! మీరు ఇంకా దొర పెత్తనంలోని బానిసల్లా పిరికి మాటలు అనటం సిగ్గుచేటు. కాకికి ఎంగిలి మెతుకులు వేసినటుల మీకు చేసిన కొద్ది సహాయానికే ఆయనకు ఏదో ఋణపడి వున్నట్టు బాధపడుతున్నారు.

మన చెమట కష్టం, మనం రక్తం నీరు చేసుకుని పనిచేసింది మరచిపోయారు. మార్గంలో ఎదుట నిలిచే శక్తులన్నిటినీ తుదముట్టించాల్సిందే.



**కన్యత్వం**

'నాకు కన్యాత్వం ఛాలా ముఖ్యం. నేను ఎవరితోనైనా ప్రేమలోపడితే వారిని అంటకుండా ప్రేమిస్తాకాని సెక్స్ జోలికి పోను. వివాహేతర సంబంధాలన్నా నాకు ఒళ్ళుమంట. పెళ్ళికి ముందు సెక్స్ అసలే పనికిరాదు' ఇలా అని దేవుడు చెప్పాడు కాబట్టి నేనూ అంతే అంటుంది ప్రతిభాసిన్హా.

"కేంద్రదళం ఆదేశం, మన చేతిలో ఏమీ లేదు. ఆ విషయంలో ఇక చర్చ అనవసరం" అంటూ ఉద్రేకంగా ముగించాడు.

సభ్యులు ఎవరూ తదుపరి మాట్లాడ సాహసించలేదు.

దొర అర్ధరాత్రి ప్రయాణంగా ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం అందింది. దొర బయలు దేరే సమయాన్ని ముందుగా తమకు తెలియజేసే బాధ్యత ఎవరిమీద పెట్టాలా అని చర్చకు వచ్చిన ప్పుడు గదిలో పనిచేసే రంగయ్య కొడుకు రాములు మీదికి నాగయ్య దృష్టి వెళ్ళింది.

"తమ్ముడూ! దొర జీతగాళ్ళుగా హీనంగా వుంటున్న సోదరులంతా పని మానుకుని స్వేచ్ఛా జీవులయ్యారు. మీ నాన్న రంగయ్య నోరు లేని జీవులకు నీరు పోసేవాడు లేకపోతే వాటి వుసురు తగలదూ' అంటూ గదిని అంటిపెట్టుకొని వున్నాడు.

నీవు చెప్పినా వినలేదు.

ఇప్పుడు మనకు సహాయం చేసే సమయం వచ్చింది. దొర బయలుదేరే సమయం ముందుగా తెలిసేది రంగయ్య ఒక్కడికే. వెంటనే ఆ సమాచారం నీ చెవిలో వేయమను.

సిద్ధంగా వున్న దళ సభ్యులు 'కచ్చడం' ఊరి బయటకు చేరగానే తమ విధి తాము నెరవేరుస్తారు. విప్లవ ఉద్యమంలో ఓ ఘట్టం ముగుస్తుంది.

"కామ్రేడ్ రాములూ! మీ నాన్న ద్వారా కార్యక్రమం నీవే సభ్యులకు చేరవేయాలి"అన్నాడు నాగయ్య.

నాగయ్య మాట ముగియటమే తడవుగా రాములు ఉత్సాహంతో లేచి గదీ చేరుకున్నాడు.

పశువులకు మేత వేస్తూ కనిపించిన తండ్రిని చూసి "ఇంకా నీకీ వెట్టి చాకిరీ ఎందుకు!"అనుకున్నాడు రాములు జాలిగా.

తండ్రిని సమీపించి 'అయ్యా!" అంటూ వచ్చిన పనిచెప్పి "జాగ్రత్త! మరచిపోకు" అంటు హెచ్చరించి వెనుతిరిగాడు.

కొడుకును పరీక్షగా చూసిన రంగయ్య నుండి వేడి నిట్టూర్పు వెలువడింది. తన కొడుకును దళంలో చేరినవాడు చూసి ఆనందించాడు. కొడుకు నోట కొత్త కొత్త మాటలు విని పొంగిపోయాడు.

కాని ఈ క్షణాన మానవత్వం సంపదగా పేద బ్రతుకులో నిల్వ చేసుకున్న రంగయ్య మనసు విలవిలలాడింది.

14 xx xx xx

చంద్రారెడ్డి అర్ధరాత్రి రెండు గంటలకు ప్రయాణంగా నిర్ణయించుకున్నాడు.

సామాన్లు సిద్ధం చేసుకున్నాడు.

రొక్కం మొత్తం మూటగట్టి బద్రం చేసుకున్నాడు.

ఘడియలు లెక్క పెడుతూ అసహంగా అటూ ఇటూ తిరుగుతున్న చంద్రారెడ్డి మనసు కీడును శంకిస్తూంది.

మృత్యువు వెన్నాడుతున్నట్టుగా వెన్నులో వణుకు మొదలైంది.

ఈ రాత్రి ఊరుదాటి వెళ్లిపోగలిగితే చాలని వేయి దేవుళ్లకు మొక్కాడు.

"అయ్యా!" అన్న పిలుపుతో ఉలికిపడ్డ చంద్రారెడ్డి ఎదుట రంగయ్య నిలబడ్డాడు.

ఏమి వార్త వినవలసి వస్తుందో అని లోలోన వణికిపోతూ ఎట్లాగో గొంతును స్వాధీనంలోకి తెచ్చుకుంటూ "ఏంటి రంగయ్య" అన్నాడు చంద్రారెడ్డి.

"అయ్యా! మీరు వెంటనే బయలుదేరాలి" అన్నాడు రంగయ్య నెమ్మదిగా.

అతని చూపు నేలను తాకుతోంది. దీనంగా నిలబడ్డ దొరను చూడలేకపోయాడు. గంజి కోసం తప్పితే క్షణం వదలని రంగయ్య

పశువుల కొట్టంలో ఎల్లవేళలా పెండతీస్తూ, పశువులకు మేత వేస్తూ పడివుండే రంగయ్య,

తననుండి చల్లని మాట ఒక్కనాడు ఆశించని రంగయ్య,

ఈనాడు తన ప్రాణం కాపాడాలని ప్రయత్నించటం చంద్రారెడ్డి తట్టుకోలేక పోయాడు.

చంద్రారెడ్డికి విషయం అర్థమయ్యింది.

ఏ విషయమైతే తన మనసు కీడును శంకించిందో అది వాస్తవం అని రంగయ్య మాటలు చెపుతున్నాయి.

తనను కాపాడటానికి రంగయ్య వచ్చాడని, వెంటనే బయలుదేరకపోతే తన ప్రాణాలు దక్కవని తెలిసిపోయింది.

వెంటనే రంగయ్య సహాయంతో సామాను బండిలో చేర్చాడు చంద్రారెడ్డి. భార్యాపిల్లలు కూర్చోగానే నిశ్శబ్దంగా బండి బయలుదేరింది.

బండిని చంద్రారెడ్డి తోలుతున్నాడు. పున్నమి వెన్నెల నిండుగా వుంది.

బండి ముందు రంగయ్య రాగా సవారి బండి ఊరుదాటింది.

మామూలుగా మువ్వల చప్పుడుతో.గళగళా వెళ్ళే సవారి బండి శ్మశాన నిశ్శబ్దంతో కదులుతోంది నెమ్మదిగా..

ఊరి బయట కొంత దూరం వెంట వచ్చిన రంగయ్య "అయ్యా ఇక మీరు కోడెల దౌడు తీయించండి.

మీరు మొదట అనుకున్న తోవనవద్దు. దూరం అయినా రెండో తోవలో పోండి.

మీకు నెలవైన ఈ కోడెలు మీ సైగలతో గాలిలో పోతాయి" అన్నాడు రంగయ్య. అతని కళ్ళలో అంతులేని తృప్తి స్పష్టంగా కనిపిస్తూంది.



## సానుభూతి

అర్బాజ్‌ఖాన్, చంద్రచూడ్ సింగ్ నటిస్తున్న ఓ పాటకు సరోజ్‌ఖాన్ నృత్య దర్శకత్వం వహిస్తోంది. ఇంతలో ఓ జూనియర్ డాన్సర్ ముఖం మీదకు దుపట్ట గాలికి ఎగిరిపడింది. సరోజ్ ఖాన్ ఆమెను దురుసుగా తిట్టి సరి చేసుకోమ్మండట. పైగా నా హీరోలు ఎండలో వాడి పోతున్నారు. త్వరగా ప్రాక్టీసు చేయమని విసుక్కుంది.

జీతం గింజలు తప్ప ఏనాడు తననుండి ఏమీ ఆశించని అమాయకుడు రంగయ్య తన ప్రాణాలు కాపాడినందుకు చెందే సంతోషాన్ని ఆ పండు వెన్నెల్లో గమనించిన చంద్రారెడ్డి కళ్ళు చెమర్చాయి.

అప్రయత్నంగా చంద్రారెడ్డి రెండు చేతులు జోడించి నమస్కరించాడు.

ఎప్పుడు దిగారో చంద్రారెడ్డి కూతురు, కొడుకు ఇరువురు తమ చిన్నారి చేతులతో రంగయ్య కాళ్ళు చుట్టేశాయి.

దొరసాని సావిత్రమ్మ భర్తతో పాటు రెండు చేతులు జోడించి ఎదుట నిల్చుంది.

రంగయ్య మనసు కళుక్కుమంది. కళ్ళవెంట ధారగా కన్నీరు.

మౌనంగా ఇద్దరు పిల్లల నెత్తుకుని బండిలో కూర్చోబెట్టాడు.

చంద్రారెడ్డి "రంగయ్య" అంటు పిలిచాడు. "మా ప్రాణాలు కాపాడినందుకు విలువ కాదు. మా తృప్తి కోసం ఇది వుంచు" అంటూ రూపాయల కట్ట జేబులోనుంచి తీసి రంగయ్య దోసిట్లో పెట్టాడు.

రంగయ్య మనసు చివుక్కుమంది.

"అయ్యా! నేను మీ నుండి డబ్బు కోరలేదు. డబ్బు తీసుకుంటే నా వాళ్ళకు ద్రోహం చేసిన వాన్నవుతాను. ఓ నిండు కుటుంబాన్ని కాపాడిన తృప్తి చాలు" అంటూ ఇచ్చిన డబ్బుల కట్ట చిన్నారి సుజాత చేతుల్లో పెట్టాడు.

రంగయ్య వ్యక్తిత్వం చంద్రారెడ్డి దొరముందు విశ్వరూపంలా ఎదిగిపోయింది. రంగయ్య వ్యక్తిత్వం ముందు తానెంత చిన్నవాడో తెలిసిపోయింది.

మనసులోనే మనసారా మరోసారి నమస్కరించుకున్నాడు చంద్రారెడ్డి.

దొర, దొరసాని కూర్చోగానే రంగయ్య దండం పెట్టాడు.

ఆ మానవతామూర్తి వంక తృప్తిగా చూసిన చంద్రారెడ్డి తన చేతిలోని చర్నాకోళ జలిపించగానే యజమాని సైగ నెరిగిన కోడెలు గాలిలో తేల పరుగెత్తసాగాయి.

దుమ్ములో క్షణాల్లో మాయమైన బండి శబ్దం వినిపించే వరకు రంగయ్య అక్కడే నిలబడ్డాడు.

మానవత్వం మరచిన ఓ ఆగర్భ శ్రీమంతునిపై ఓ నిరుపేద జయించిన ఘట్టం ముగిసింది.

** ** **

దళం సభ్యులంతా ముసుగుతన్ని పండుకున్నారు.

నడిరాత్రి దాటాక తాము జరపబోయే 'హోమం' కోసం విశ్రాంతి తీసుకుంటున్నారు.

'ఒరేయ్ రాములూ!" అంటూ ఆందోళనతో కూడిన రంగయ్య స్వరం విని అంత దిగ్గున లేచారు.

లేచి ఆయాసంతో రొప్పుతూ "రాములూ! అర్థ రాత్రి బండి కట్టమన్న దొర నేను కన్నంటుకున్న మగతలో వుండగానే తానే బండికట్టుకొని పారిపోయాడు.

తొందరగా "పరుగెత్తండిరా" అన్నాడు రంగయ్య.

పరుగెత్తి అలసివచ్చిన వానిలా చతికిబడ్డాడు రంగయ్య.

మొదట దళ సభ్యులకు ఏమి జరిగింది అర్థం కాలేదు.

విషయం గ్రహించిన దళ సభ్యులు ఎక్కుపెట్టిన విల్లులా పరుగందుకున్నారు. ప్రతి ఒక్కరు చేతిలో కత్తో, గొడ్డలో పట్టుక పోవటం మాత్రం మరచిపోలేదు.

రాములు వారితో పరిగెత్తలేదు.

అతనికి తెలుసు తండ్రి సహాయం లేకుండా దొర బండి కట్టుకుని ఊరి పొలిమేర దాటలేడని.

కొడుకు తన వెనుక వుండిపోయాడన్న విషయం గ్రహించని రంగయ్య అంతా వెళ్ళిపోయారనుకుని చిన్నగా నవ్వుకున్నాడు.

తండ్రి నవ్వు చూడగానే రాములు అనుమానం బలపడింది.

"అయ్యా! ఎంతపని చేసినవె" అన్న శబ్దం విని ఉలిక్కిపడ్డాడు రంగయ్య.

ఎదురుగా కొడుకు రాములు.

"కసాయి దొరను కాపాడాలని ఎందుకు చూసావయ్యా" బాధగా అన్నాడు రాములు.

"నేను మనిషినిరా రాములూ" అంటూ చిన్నగా గొణిగాడు రంగయ్య.